తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
30 మార్చి 2024
పేజీలు : 08
Follow :



# శునకాల వీరంగంతో బెంబేలు..

- దాడులకు పాల్పడుతున్న గ్రామ సింహాలు..
- వీధి కుక్కలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు..
- వీధి కుక్కల దాడులు తీవ్రం కాకముందే మున్సిపల్ శాఖ నియంత్రణ చర్యలు తీసుకోవాలి..



**దేవరకొండ మార్చి 29 జనంసాక్షి :** గ్రామ సింహాల (వీధి కుక్కల) హడావుడి అంతా ఇంతా కాదు. ఉదయం తెల్లవారుజాము నుంచే రోడ్లపై తిరుగుతూ కవర్లు, పేపర్ బాయ్స్, పాల ప్యాకెట్లు, అందించే వారిపై గ్రామ సింహాలు దాడులు చేస్తున్నాయి. దేవరకొండ పట్టణంలోని ఒక పదహారో వార్డులోనే వాసవి బజార్లో వీధి కుక్క స్వైర విహారం చేసి చిన్నారులపై విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన జరిగింది. ఒకేరోజు దాదాపు పదిమంది చిన్నారులను కుక్క కరిచిందని బాధితులు తెలిపారు. దేవరకొండ పట్టణంలో ముఖ్యంగా మూడో వార్డు,నాలుగో వార్డు, పదిహేనో వార్డులోని శాలిబండ, సంతోషిమాత కాలనీ,గాంధీ బజార్లో గ్రామ సింహాలు ఎక్కువగా ఉన్నాయని, అక్కడి నుండి ఒంటరిగా వెళ్లే చిన్నపిల్లల తల్లిదండ్రులు కుక్కల గురించి తీవ్ర భయాందోళనకు గురవుతున్నరు. మున్సిపాలిటీ ఏరియాలలో శునకాలను పట్టుకొని ఇంజక్షన్లు లేదా శస్త్ర చికిత్సలు చేయవలసిన నిబంధనలు ఉన్నప్పటికీ మునిసిపల్ శాఖ నుండి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని పట్టణవాసులు వాపోతున్నారు. వీధి కుక్కల దాడులు తీవ్రం కాకముందే కుక్కల నియంత్రణ పై చర్యలు చేపట్టాలని, వీధి కుక్కల వెంటనే నివారణకు చర్యలు తీసుకొని రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## మతోన్మాదానికి చోటు లేదు

**జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి..**

**సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్**




## వేసవి ప్రారంభంలోనే తాగునీటి సమస్య..

- తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ డిమాండ్
- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- గొంతు ఎండిపోతున్న పట్టించుకొనే నాధుడే కరువయ్యారు
- మణుగూరు మున్సిపాలిటీలో తాగునీటి కష్టాలు..

2లో..





## అదనపు కట్నం వేదింపులకు వివాహిత ఆత్మహత్య





**పెన్ పహాడ్ మార్చి 29 (జనంసాక్షి) :** అదనపు కట్నం వేధింపులకు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై పెరిక రవీందర్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిండిపోలు అయోధ్య కూతురు చందన (23)ను మిర్యాలగూడెం కు చెందిన ఆనందం వేణుకు ఇచ్చి 2021లో వివాహం జరిపించారు, వీరికి 18 నెలల కుమారుడు ఉన్నాడు. కొన్ని నెలల నుండి భర్త వేణు ,అత్త విజయలక్ష్మిలు అదనపు కట్నం కోసం వేధిస్తుండగా చందన తల్లిగారింటిలో ఉంటు భర్త వేణు ,అత్త విజయలక్ష్మి పై డిసెంబర్ 2023లో పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగింది, అయినా భర్త వేణు అన్నారం గ్రామనికి వచ్చి అదనపు కట్నంకోసం, తన మీద పెట్టిన కేసు విషయంలో రాజీ పడాలని వేధిస్తుండేవాడని తెలిపారు. వీరి వేధింపులకు తట్టుకోలేక గురువారం రాత్రి తల్లిగారి ఇంటి పై కప్పు రేకులకు ఉన్న రాడ్ కు చీరతో ఉరేసుకొని మృతి చెందినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు. తండ్రి అయోధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనను డీఎస్పీ రవి, తాసిల్దారు మహేందర్ రెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డిలు సందర్శించారు...

## 6,99,900/- వ్యక్తి ఖాతా నుండి గల్లంతు

- ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిందని నిర్ధారణ - సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేసిన బ్యాంకు సిబ్బంది
- ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దు
- పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముదిగొండ బ్రాంచ్ మేనేజర్ జి.శ్రీధర్

**దేవరకొండ మార్చి 29 జనంసాక్షి :**దేవరకొండ మండల పరిధిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముదిగొండ శాఖలో ఓ ఖాతాదారుని అకౌంట్ నుండి 6,99,900/- గల్లంతయ్యాయి. ముదిగొండ గ్రామానికి చెందిన మారుపాకల బాలయ్య ఖాతా నుండి నుండి అక్షరాల ఆరు లక్షల తొంబై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు శుక్రవారం రెండు విడతల్లో గల్లంతయ్యాయి. బాలయ్య చరవానికి సందేశం రావడంతో బ్యాంకుకు పరుగులు తీశారు. బ్యాంకు సిబ్బందిని సంప్రదించగా ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిందని, సైబర్ క్రై_మ్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గుండా శ్రీధర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్‌లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్‌డేట్ చేయమని వచ్చే మెసేజ్‌లకు స్పందించకూ దదన్నారు.

# మతోన్మాదానికి చోటు లేదు

## జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలి..

## సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

ఖమ్మం, మార్చి 28,(జనం సాక్షి) :

జిల్లాలో రాజకీయాలు కలుషితమయ్యాయని, జిల్లాలోని ప్రజాస్వామ్యవాదులు జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుంది అని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. ఖమ్మంలో మతోన్మాదానికి చోటు లేదని తెలిపారు. జిల్లాలో కులమత తారతమ్యాలు లేకుండా జీవించే వాతావరణాన్ని కమ్యూనిస్టులు కల్పించారన్నారు. అటువంటి వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు బీజేపీ దిగుతోందన్నారు. జిల్లా ప్రజా సమస్యలపై ప్రతి సందర్భంలోనూ కమ్యూనిస్టులు, లౌకిక పార్టీలు జిల్లా జిల్లా ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేశాయని గుర్తు చేశారు. మతోన్మాద రాజకీయాలు జిల్లాలోకి రాకుండా చూడాల్సిన బాధ్యత లౌకిక, ప్రజాస్వామ్యవాదులపై వుంది అని తెలిపారు. మతోన్మాద శక్తులకు జిల్లా ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. తాగునీటి ఎద్దడి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడారు. జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. గ్రామాలు, నగరాల్లో నాలుగైదు రోజులకు ఒకసారి నీరు ఇస్తున్నారని తెలిపారు. ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేని కారణంగానే తాగునీటి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. సాగర్ ఆయకట్టులో పొలాలు ఎండిపోతున్నాయని, ట్రాక్టర్లతో నీటి తడులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. కొన్ని ప్రాంతాలను మాత్రమే అభివృద్ధి చేస్తే.. మిగతా ప్రాంతాల నుంచి వ్యతిరేకత వస్తుందని హెచ్చరించారు. గత పాలకులు ఇదే తరహా పాలన చేయడం వల్లనే ప్రజలు దానిని తిరస్కరించాలని తెలిపారు. జిల్లాలో పరిశ్రమలు, కార్మికులు ఎక్కువగా ఉన్న దృష్ట్యా ఖమ్మం కేంద్రంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. తీగల బ్రిడ్జి, ఆర్సీసీ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. మున్నేరుపై రంగనాయకుల గుట్ట వద్ద మరో వంతెన నిర్మించాలని, వ్యవసాయ మార్కెట్ కు వచ్చే వాహనాలకు ఇది సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు. ఖమ్మం జిల్లాలో మతోన్మాదానికి చోటు లేదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై . విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# వేసవి ప్రారంభంలోనే తాగునీటి సమస్య..

- తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ డిమాండ్..
- ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు..
- గొంతు ఎండిపోతున్న పట్టించుకొనే నాథుడే కరువయ్యారు..
- మణుగూరు మున్సిపాలిటీలో తాగునీటి కష్టాలు..

మణుగూరు, మార్చి 29 (జనంసాక్షి):

వేసవి ప్రారంభంలోనే తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుక్కెడు నీటి కోసం పంపుల వద్ద గంటల తరబడి నిలబడాల్సిన దుస్థితి ఏర్పడిందని మణుగూరు పట్టణ సిపిఐ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మణుగూరు మున్సిపాలిటీలో గత మూడు రోజులుగా మంచినీరు లేక స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. మహిళలు వద్ద పడిగాపులు కాస్తున్నారు. ముందస్తు ప్రణాళికా లేని మణుగూరు మున్సిపాలిటీ అధికారులు వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ,మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల ప్రజలకు మంచినీరు అందించాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం ప్రారంభం కాగానే నీటి ఎద్దడి ఏ విధంగా ఉంటుందని ముందే తెలిసినా, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు . గోదావరిలో మంచినీరు పాయ ఎండి పోతుందని ,దీనివలన మంచినీళ్లు అందడం లేదని, తెలిసిన అధికారులు ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. మూడు రోజులుగా మంచినీరు అందించే పరిస్థితి లేదని, ఓ వైపు ఎండల తీవ్రత పెరగడంతో, ప్రజలు మంచినీరు లేక అల్లాడుతున్నారని, మంచినీటి పన్ను కడుతున్నప్పటికీ నీరు అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చాల్సిన మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం పట్టింపులేదని, పన్నులు వసూలు చేసే విషయంలో ఉన్న ఆసక్తి తాగు నీరు అదించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి మున్సిపాలిటీ గ్రామాల ప్రజలు దాహార్తిని తీర్చి మంచినీరు అందించాలని ,భవిష్యత్తులో ఈలాంటి జరగకుండా, చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు , కార్యవర్గ సభ్యులు తోట రమేష్, ఎస్వి నాయుడు, జక్కుల రాజబాబు ,రాయల భిక్షం ,కొత్తపల్లి సీతారాములు, కన్నెబోయిన ప్రసాద్, మంద కోటి, ఆదర్ల రాములు, రావుల రాములు, తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద బెలిదె శ్రీశైలం జ్ఞాపకార్థం వారి కుమారులు వాసవి క్లబ్ జోన్ ఛైర్మన్,శబరీ నగర్ అయ్యప్ప స్వామి వారి దేవాలయ ఛైర్మన్ బెలిదే శ్రీనివాసులు, బెలిదే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. బెలిదే శ్రీశైలం జ్ఞాపకార్థం పేదవారి ఆకలి తీర్చడం, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఐదేళ్లుగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిరికొండ రవీందర్, కలకోట లక్ష్మయ్య, చల్లా లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, పాలవరపు శ్రీశైలం, కోట రమేష్, జూలకంటి నాగరాజు, బికుముల్ల కృష్ణ, పబ్బతి కరుణాకర్, తల్లాడ చందన్, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలకు పట్టాలి ఇవ్వాలి

## మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి వినతి

నేరేడుచర్ల (జనంసాక్షి) :



నేరేడుచర్ల పట్టణంలో పేదలు వేసుకున్న గుడిసెలకు శాశ్వత పట్టాలిచ్చి, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ లో నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ కేంద్ర కమిటీ సభ్యుడు గోకినపెల్లి వేంకటేశ్వర రావులు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల నుండి నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 243,244 లో నిలువ నీడలేని నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు కలెక్టర్,సంబంధిత అధికారులను,మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. అయినా నిర్లక్ష్యం చేస్తూ గుడిసెలను తొలగించి పేదలపైన,నాయకుల పైన అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించి, అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పేదలకు ఇంటి స్థలం ఇచ్చి,ఇంటి నిర్మాణానికి 5 లక్షల కో రూపాయలు ఇస్తానన్న హామీ మేరకు ఎప్పటినుంచో నేరేడుచర్ల ప్రభుత్వ స్థలంలో గుడిసెలేసుకొని నివాస ఉంటున్న 250 కుటుంబాలకు ఇంటి స్థలాల పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం.ఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ హుజూర్నగర్ డివిజన్ కన్వీనర్,వాస పల్లయ్య,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు ఎస్డి హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకుడు వాస కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

## సర్వమానవాళి పాప విమోచన కోసం ఏసు త్యాగం చేసిన రోజు ఈ గుడ్ ఫ్రైడే

## పాస్టర్ . బి యం దైవప్రియం

## యం.బి ఇమ్మాన్యుయేల్,చర్చ్ కొండభీమనపల్లి

దేవరకొండ జనం సాక్షి మార్చి 29

దేవరకొండ మండల పరిధిలోని కొండభీమనపల్లి యం.బి ఇమ్మాన్యుయేల్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. యం.బి ఇమ్మాన్యుయేల్చర్చ్ కొండభీమనఏల్లి పాస్టర్ . బి యం దైవప్రియం గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు. మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ స్నేహపూర్వకంగా, ఇతరుల పట్ల ప్రేమగా మెలగాలని సూచించారు.



# మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత పోరాడాలి

చిలుకూరు,మార్చి29(జనంసాక్షి):



మతోన్మాదానికి వ్యతిరేకంగా యువత ఉద్యమించాలని అఖిల భారత యువజన సమైక్య సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏ.ఐ.వై.ఎఫ్ మండల ఆఫీస్ బేరర్ల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక మతం పేరుతో దేశం చీలిపోయిందని భారతీయులందరూ సోదరి సోదర భావంతో మెలగాల్సిన తరుణంలో హిందువునని గర్వించు హిందువుగా జీవించు అంటూ యువతను రెచ్చగొట్టి సమాజాన్ని బీటలు వారుస్తున్నారని కులం పేరుతో, మతం పేరుతో, ప్రాంతం పేరుతో, భాష పేరుతో, ప్రజల మధ్య వైశ్యమ్యాలు రెచ్చగొట్టడం అత్యంత ప్రమాదకరమని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల్లో నమ్మబలికి రెండుసార్లు అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అధికారం అనుభవించి 10 కోట్ల ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు. గత ఎన్నికల్లో పుల్వామా ఘటనలు ముందు పెట్టుకొని ప్రజలను రెచ్చగొట్టి ఎన్నికల బరిలోకి దిగారని, పుల్వామా నిందితులను ఇంతవరకు ఎందుకు పట్టుకోలేదని అక్కడికి పేలుడు సామాగ్రి ఎలా వచ్చిందో ఇంకా ఎందుకు తేల్చలేకపోయారని ఆయన అన్నారు. మళ్ళీ ఇప్పుడు రామ మందిరం అంశాన్ని ముందుకు తెచ్చి ఎన్నికలకు వస్తున్నారని నిరుద్యోగ సమస్యలకు పరిష్కారం చూపలేని వాళ్లకు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరకు చట్టబద్ధత కల్పించలేని వాళ్లకు ఓటు అడిగే నైతిక అర్హత ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల ఎస్.బి.ఐ విడుదల చేసిన లెక్కల్లో 12 వేల కోట్లు అని చెప్తుంటే ఎలక్ట్రోరల్ బాండ్స్ విలువ 20 వేల కోట్లు అని అమిత్షా అంటున్నాడని మిగిలిన 8000 కోట్లు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో ప్రధాని మోడీ దేశ ప్రజలకు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.వై.ఎఫ్ చిలుకూరు మండల అధ్యక్షుడు, అనంతుల రాము, కార్యదర్శి కడారి మధు, కిషోర్,రవి,తదితరులు, పాల్గొన్నారు.

జనంసాక్షి
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం - నల్గొండ సూర్యాపేట యాదాద్రి భువనగిరి
శనివారం 30 మార్చి 2024


## వైభవంగా శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి రథోత్సవం..

### ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ ..

### స్వామివారికి ప్రత్యేక పూజలు..



చింతపల్లి మార్చి 29(జనం సాక్షి) శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు..చింతపల్లి మండలం తీదేడు(వెంకటం పేట) గ్రామంలో గుట్టపై వున్న శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున రథోత్సవ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామీ వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సాయంకాలం గ్రామంలో వసంతోత్సవ కార్యక్రమం ,హెరీలీ ,స్వామివారి మంగళహారతి, జాతర ముగింపు ఉత్సవ కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ తీదేడు గ్రామ మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,ఏపీపీ జాని యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరాజ్ ఖాన్,సిరందాసు కృష్ణయ్య,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,హరి నాయక్,ధరణిపతి రమణ రావు,కొరివి యాదగిరి,సోనాగంటి కృష్ణమా చారి,మోర కిరణ్ బాబు,కలగొని రాజు, గోవర్ధనా చారి,గునమోని శ్రీనివాస్, దాసరి ముత్తయ్య,దాసరి మారయ్య,అంజయ్య,ఊరే జనార్ధన్,శివర్ల శంకర్ యాదవ్,ఈడమోని శ్రీనివాస్, వెంకటేష్, గునమోని కొండల్,కాయితి రాజవర్ధన్ రెడ్డి,కాయితి కిరణ్ రెడ్డి,మునగాల విద్యానాధం,గురవయ్య,పరిపూర్ణ చారి,పూజారి ప్రభాకర్ శర్మ,,శ్రీనివాస్,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.....



## లంబాడీల సాంస్కృతిక , సాంప్రదాయాలు మెరుగుపరచడమే

### సిఖో సిఖావో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం..



**ఖమ్మం ఆర్సి ,మార్చ్ 29 (జనంసాక్షి) :**
ఖమ్మం జిల్లా ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో జరిగిన సిఖో సిఖావో కార్యక్రమానికి రవీందర్ నాయక్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జై సింగ్ రాథోడ్ పాల్గొని మాట్లాడారు . భారతదేశంలో గోర్ ధర్మము – ఉనికి మన పాత్ర , భారత రాజ్యాంగం అమలు తీరు తెన్నులు – గోర్ జాతి సాధించిన ప్రగతి , వ్యక్తులుగా శక్తులుగా జాతి అభివృద్ధికి చేయాల్సిన కృషి అనే అంశాలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చేసిన ఉద్యమకారులు మేధావులు శ్రేయోభిలాషులు విస్తృతంగా చర్చించారు . ఈ సందర్భంగా ఎల్ ఎస్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భద్రు నాయక్ ప్రవేశపెట్టగా సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది . భారత దేశంలో పూర్వం పురాతన మతంగా వెలసిల్లిన గోర్ జాతిని ఒక మతంగా గుర్తించి రాజ్యాంగంలో చేర్చాలి . భారతదేశంలో 20 కోట్ల మంది జనం మాట్లాడే గోర్ బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలి . కేంద్ర ప్రభుత్వం , దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలు గోర్ జనాభా ప్రాధిపాదికన నిధులు కేటాయించాలి , విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో జనాభా వాటా కల్పించాలి . గోర్ జాతి ఐక్యత కోసం తండాలలో గూడాలలో పట్టణాలలో గోర్ ధర్మాన్ని పటిష్ట పరచాలి . పరమత ధర్మాలు ఆచారాలు పాటించేవాళ్లు తిరిగి స్వధర్మంలోకి వచ్చే విధంగా కృషి చేయాలి . సాంస్కృతి సంప్రదాయ పరమైన శిక్షణ తరగతులు నిర్వహించి యువతను చైతన్య చేయాలి . గోర్ చరిత్రకారుల , సామాజిక పరివర్తకుల చరిత్రను కేంద్ర ప్రభుత్వం పాఠ్య పుస్తకాల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలి . సాంస్కృతిక పునర్నిర్మాణానికి , అభివృద్ధికి ప్రతి ఒక్క గోర్ కృషి చేయాలి . ఈ కార్యక్రమంలో లచ్చిరాం నాయక్ , కృష్ణ నాయక్ , ఉపేందర్ నాయక్ , జగదీష్ నాయక్ , రవీంద్ర నాయక్ , బట్టు రాజశేఖర్ , ఉపేంద్ర భాయి , మామిడాల ఝాన్సీ , కృష్ణవేణి , లక్ష్మీ , ఉష , శివనాయక్ , లాలూ నాయక్ , కోటేష్ నాయక్ , నాగరాజు , రామకృష్ణ , వీరన్న నాయక్ , రవి , రాము తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): మానవాళిని ఉద్ధరించేందుకు భూమిపై అవతరించి సర్వజనుల కోసం రక్తం చిందించిన మానవతా మూర్తి ఏసుక్రీస్తు అని జిల్లా కేంద్రంలోని డబ్ల్యూఎంఈ చర్చ్ పాస్టర్ జాన్ మార్క్ అన్నారు.శుక్రవారం గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులు అత్యంత పర్వదినంగా చేసుకునే పండుగల్లో గుడ్ఫ్రైడే ఒకటని అన్నారు.సర్వమానవాళి సౌభ్రాతృత్వం కోసం ఏసు ప్రభువు తన రక్తాన్ని చిందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్, జాకబ్, ఇమాన్యుయేల్, పలువురు విశ్వాసులు పాల్గొన్నారు.

## సిటీ సివిల్ కోర్ట్ అడ్వకేట్ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యునిగా వనం వినోద్ కుమార్



దేవరకొండ జనం సాక్షి మార్చి 29 దేవరకొండ పట్టణానికి చెందిన న్యాయవాది వనం వినోద్ కుమార్ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టులో అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించి తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తన పై ఉన్న నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా ప్రతి క్షణం న్యాయవాదుల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని తెలిపారు.

# ప్రపంచంలోనే శక్తివంతమైన ఆయుధం చదువు

### జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): ప్రపంచంలోనే శక్తివంతమైన ఆయుధం చదువు అని, మనం నిగ్రహాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా ఏదైనా వినగలిగి, నిలబడగలిగి, గెలవగలమనే సామర్థ్యం విద్య ద్వారానే సాధ్యమవుతుందని, జర్నలిజంలో డాక్టరేట్ పొందడమే కాకుండా బంటు కృష్ణ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రశంసించారు. ఇటీవల జర్నలిజంలో పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ ను గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ బంటు కృష్ణను ఏఎస్పి నాగేశ్వరరావుతో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యను ఆర్జించి విజ్ఞానవంతులై ప్రపంచ మేధావిగా గుర్తించబడ్డ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని పట్టుదలతో తాను కన్న కలలను నిజం చేసుకోవడం అందరికీ సాధ్యం కాదని, తన గోల్ రీచ్ అయ్యేవరకు నిరంతర తపన పట్టుదలతో కొనసాగడం అభినందించదగ్గ విషయమని అన్నారు. అవిరళకృషి, నిరంతర సాధన ద్వారా ప్రతివారు కూడా విద్యలో అగ్ర శిఖరాలకు చేరుకోవచ్చని సూచించారు. ప్రతివారు కూడా చదువుతోపాటు సంస్కారం, మానవత్వం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.చదువు ద్వారా సంపాదనే కాకుండా కీర్తి ప్రతిష్టలు కూడా వస్తాయని వివరించారు.అదే విధంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, టైలర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు దూలం నగేష్ డాక్టరేట్, గోల్డ్ మెడల్ సాధించిన డాక్టర్ బంటు కృష్ణను ఘనంగా సన్మానించారు.డాక్టర్ బంటు కృష్ణ గోల్డ్ మెడల్ సాధించారని సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న తుంగతుర్తి







నియోజకవర్గం దోనబండ తండా, గుడి తండా వాసులు కృష్ణ దంపతులను తమ తండాకు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాత్ లోత్ ప్రవీణ్ నాయక్ ,బావ్ సింగ్, బాలాజీ నాయక్,పూలమ్మ, బానోత్ రాములు నాయక్, రవి నాయక్, చందు నాయక్, సమంత, నిత్యశ్రీ, పండు, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు..

తుంగతుర్తి మార్చి 29 (జనం సాక్షి)
భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామాల కిరణ్ కుమార్ రెడ్డిని శుక్రవారం తుంగతుర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులోని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చామల మాట్లాడుతూభువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తల కృషి చేయాలని ఆయన కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రజలందరికీ అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో
భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి జలంధర్, దేవరపు రమేష్, మాచర్ల యాకన్న, మాచర్ల రామ్ ఆజాద్ కాస్ట్రో, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ వివాహాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు

## చేగువేరా ఆదర్శ వివాహ వేదిక ద్వారా 61వ వివాహం సందర్భంగా వక్తల పిలుపు...



ఖమ్మం టౌన్,మార్చ్ 29(జనంసాక్షి) ఆదర్శ వివాహాల ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చని అందుకే యువత ఆడంబరాలకు పోకుండా ఆదర్శంగా చేసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని బివికే జనరల్ మేనేజర్ వై శ్రీనివాసరావు గారి పిలుపునిచ్చారు.స్థానిక సుందరయ్య భవనంలో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ నిర్వహిస్తున్న చేగువేరా ఆదర్శ వివాహ వేదిక ద్వారా షేక్ షరీఫ్ ,షేక్ ఇస్రాత్ ల వివాహం 61వ ఆదర్శ వివాహం గా రిటైర్డ్ టీచర్ షేక్ అఫ్జల్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. బీవీకే జనరల్ మేనేజర్ ఆచార్యులుగా వ్యవహరిస్తూ ఈ వివాహాన్ని జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేటి యువత పెళ్ళంటే చాలా ఆడంబరాత్మ చేసుకుంటున్నారని, రకరకాల ఖర్చులు పెడుతున్నారని, దీనివల్ల సమాజానికి ఉపయోగపడేది ఏమీ ఉండదని ఆయన సందర్భంగా అన్నారు. ఆడంబరాలకు వెళ్లకుండా ఆదర్శ వివాహాలు చేసుకోవడం ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు అని, కులం మతం ప్రాంతం ఇతర సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు ఈ కులాంతర మతం చేసుకోవడం ద్వారా సమాజంలో కులం మతం పోవడానికి ఉపయోగపడుతుందని అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేశారు.ఈ సందర్భంగా షేక్ అఫ్జల్ మాట్లాడుతూ ఆదర్శ వివాహాలు చేసుకున్నటువంటి వాళ్ళు సమాజంలో ఆదర్శంగా ఉండాలని వాళ్ళని చూసి ఇతరులు నేర్చుకునే విధంగా ఉండాలని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆదర్శ వివాహాలు మంచిగా ఉంటూ ఉన్నాయని , డివైఎఫ్ పై నిర్వహించిన 60 వివాహాలు ఆదర్శంగానే జీవిస్తున్నారని ఆయన సందర్భంగా గుర్తు చేశాడు. డివైఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ ప్రయత్నాన్ని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ కులం మతం ప్రాంతం నీతి జాతి డబ్బు పరువు పేరుతోనే నిజమైన ప్రేమికులను విడదీస్తున్నారని. అలా విడదీయకుండా వాళ్ళని కలిపేందుకు ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. అలా విడదీస్తున్న వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆత్మహత్యలు చేసుకోవద్దని నిజమైన ప్రేమను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. నిజమైన ప్రేమికులు తల్లిదండ్రులు కూడా ఒప్పించి వివాహాలు చేసుకోవాలని ఆయన వారికి గుర్తు చేశారు. ప్రేమించడం ఒక్కటే సరికాదని వాళ్ళ కాళ్ళ పైన వాళ్ళ నిలబడి సమాజాన్ని కూడా ఆదర్శంగా ఉండాలని ఆయన సందర్భంగా గుర్తు చేశారు. 61వ ఆదర్శ వివాహం చేసుకున్న వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు, పాల్గొన్న అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వధూవరులబంధువులు, స్నేహితులు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు జక్కంపూడి కృష్ణ ,కూరపాటి శ్రీను రావులపాటి నాగరాజు, భూక్య ఉపేందర్ నాయక్, ఆర్ ప్రకాష్ ,పుల్లారావు,సాయి రాజేష్, రమణ, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.



## జీసస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే..

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

కల్లూరు, మార్చి 29(జనం సాక్షి)
కరుణామయుడైన ఏసు ప్రభువును సీలువవేసిన గుడ్ ఫ్రైడే రోజు,ఆ తరువాత ఆయన పునరుజ్జీవించిన ఈస్టర్ సండే రోజు.. ఈరెండు మానవాళి చరిత్రను మలుపు తిప్పిన ఘట్టాలు అని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, మట్టా రాగ,మయి దయానంద్ తెలిపారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని 40 రోజులపాటు జీసస్ తపస్సు కాల ఉపవాస దీక్షలు చేపట్టిన క్రైస్తవ భక్తులు , క్రైస్తవులు ఆర్.సి.యం చర్చి ఆధ్వర్యంలో కల్లూరు పట్టణంలోని పురవీధులలో పట్టణ మెయిన్ సెంటర్ అంబేద్కర్ కూడలి వరకు ఏసుప్రభు ప్రార్థన గీతాలను ఆలపిస్తూ శిలువ యాత్ర నిర్వహించారు. వందలాది మంది పాల్గొన్న ఏసుప్రభు సజీవ శిలువ యాత్రలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ఏసుక్రీస్తు శిలువను తన భుజాలపై వేసుకుని మోసారు.ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని యేసు వాక్యమును తెలియజేస్తూ ప్రసంగించారు.జీసస్ మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని తెలిపారు.మానవాళి పట్ల ప్రేమ,నిస్సహాయుల పట్ల కరుణ,శత్రువుల పట్ల క్షమ,,అవధులు లేని త్యాగం జీసస్ జీవితం, మానవాళికి ఇచ్చిన సందేశం అని ఎమ్మెల్యే రాగమయి పేర్కొన్నారు.ఈ సంధర్భంగా క్రైస్తవులందరికీ మట్టా రాగమయి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామాపురం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు..

నేరేడుచర్ల (జనంసాక్షి):
మున్సిపాలిటీ పరిధిలో రామాపురం ఆర్.సి.ఎం,చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలను నిర్వహించారు.ఏసుక్రీస్తు స్లివను మోసే కార్యక్రమం నేరేడుచర్ల నుండి శాంతినగర్ మీదుగా రామాపురం గ్రామంలో 14 స్థలాల స్లీవ మార్గాన్ని క్రైస్తవ సోదరులందరూ ఉపవాస దీక్షతో భక్తి ప్రపత్తులతో శాంతియుతంగా,నిర్వహించారు.విచారణ గురువులు ఫాదర్ సాగర్ రాజు మాట్లాడుతూ యేసుక్రీస్తు మానవాళి పాపాల కొరకు తన రక్తాన్ని చిందించి కల్వరిలో శిలువపై తన ప్రాణాలు అర్పించాడని దానికి చిహ్నంగా మనం గుడ్ ఫ్రైడే వేడుకను జరుపుకుంటున్నామని పవిత్రమైన ఈ శుక్రవారం రోజు నుండి అందరూ సోదరి ప్రేమ కలిగి ఉండాలని శాంతియుతమైన జీవితాన్ని జీవించాలని ఒకరికొకరు సహాయం చేసుకోవాలని ఏసుక్రీస్తు చూపించిన శాంతియుత మార్గంలో జీవించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రైస్తవ గుడి పెద్దలు చింతమల సైదులు, వేముల ఫ్రాన్సిస్,పాశం లూకాస్,గండమల్ల పాపయ్య, కొమ్మారెడ్డి ప్రకాష్ రెడ్డి ,పసల భర్థలోము,కొదమగుండ్ల బాలస్వామి,కొదమగుండ్ల శ్రీను,వేముల రవి,వేముల వినోద్ మరియు రామాపురం క్రైస్తవ సహోదరీ సహోదరులు పాల్గొన్నారు.



# మోడీ గ్యారంటీ...కోహినూర్ గ్యారంటీ

### బిజెపి కి నిశ్శబ్ద వేవ్ వస్తోంది.. - దేశవ్యాప్తంగా మోది గాలి వీస్తుంది

### మిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడి



ఖమ్మం బ్యూరో,మార్చి29(జనంసాక్షి)
బీజేపీ పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి,ఖమ్మం పార్లమెంట్ నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు పాల్గొని,జిల్లా కార్యాలయంలో పత్రికా సమావేశంలో మాట్లాడారు.

**పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రెస్ మీట్ కామెంట్స్...**

వినోద్ రావు ను అభ్యర్థిగా ఎంపిక చేయడం అభినందనీయం అన్నారు.బిజెపి కి నిశ్శబ్ద వేవ్ వస్తోంది. తక్కువ మాట్లాడి,ఎక్కువ పనిచేసే వ్యక్తి వినోద్ రావు.దేశం,పార్టీ,స్వలాభం కొరకు పనిచేసే నైజం బిజెపి పార్టీ సిద్ధాంతం. విజన్ ఉన్న మోడీ నాయకత్వంలో పని చేయడం సంతోషం.14 రాష్ట్రాల్లో పాలనగావిస్తు,14 కోట్ల సభ్యత్వం కలిగినది బిజిపి పార్టీ. .బిజెపి 370 పై న సీట్లు గెలుచుకోనుంది.ఐక్య కూటమి పెరుతో చెల్లా చెదురై జైళ్లపైన వాళ్ళు బురదజల్లే ప్రయత్నం చేస్తు న్నారు. లక్షలాది మంది ప్రజలు స్వాగతం పలుకుతున్నారు.గత ఐదేళ్ల క్రితం తమిళనాడు గోబ్యాక్ అన్నది,ఇప్పుడు అదే తమిళనాడు స్వాగతం పలుకుతున్నారు. గెలుపు తధ్యమని మాకు తెలుసు.ఓటమి తధ్యమని వారికి డిసైడైంది. అప్పుల ఊబిలో బిఆర్ఎస్..అప్పులను చూపి కాంగ్రెస్ అభివృద్ధిని పక్కదారి పట్టిస్తున్నారు. మోడీ గ్యారంటీ...కోహినూర్ గ్యారంటీ.ఆకర్షించే గ్యారంటీ బిఆర్ఎస్ ది. 7 లక్షల కోట్లకు పైన అభివృద్ధి పనులను మోడీ చేసి చూపించారు. 175 రకాల సంక్షేమ ఫలాలను ప్రజలకు అందుబాటు లోకి తెచ్చిందన్నారు. ఎసెక్టార్ చూసిన బలమైన పునాదితో దేశం ముందుందుంది.4 వందల సీట్లకు పైబడిన గెలిచిన దానిలో ఖమ్మం ఒకటి కనుందన్నారు. .బిఆర్ఎస్ మునిగే నవాలా ఉంది. బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే నిరూపయోగం.వినోద్ రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.టిడిపి,జనసేన పార్టీల శ్రేణులు బిజెపి పార్టీ వైపు కదిలిరావాలని కోరారు.దేశ హితంగా పనిచేసేది బిజెపి మాత్రమేనని స్పష్టం చేశారు.పార్టీ టిక్కెట్ అందరూ ఆశపడతారు.టిక్కెట్ దక్కని వారు కూడా వినోద్ రావు గెలుపుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఎస్టీ లకు 12 శాతం రిజర్వేషన్ ఏమైందన్నారు.మెడిగడ్డపై విచారణ ఏమైందని ప్రశ్నించారు.పోలింగ్ వరకు పార్టీ శ్రేణులు విస్తృత సేవ చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఖమ్మం జిల్లా ప్రజలు విద్యావంతులు.ఆలోచించి ఓటు వేయాలి.త్రీబుల్ తలక్, మహిళ బిల్లు, రామాలయం మందిర ఏర్పాటు జఠిలమైన సమస్యలపై పోరాడిన పార్టీకి ఓటు వేయాలని అభిలాషించారు.

**వినోద్ రావు కామెంట్స్...**

ప్రజలు బాగా ఆదరిస్తున్నారు.బీజేపీకి ఓటు వేస్తే,మోడీకి వేసినట్లేనని సంతోషం వ్యక్తం చేస్తున్నారు.వేసిన ఓటు జిల్లా అభివృద్ధికి దోహదపడుతోందని ప్రజలు అంటున్నారు. చేరికలు బాగా జరుగుతున్నాయి. రానున్నా రోజుల్లో కూడా చేరికలు పెద్ద ఎత్తున జరగనున్నాయి.మోడీ నాయకత్వానికి ఆసక్తి చూపుతూ స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొనేందుకు వస్తున్నారు. వాట్సాప్ లో మెసేజ్ చేస్తే చాలు వారి వద్దకు వెళ్లి తన నెంబర్ 9505439505 కు కాల్ చేసిన వెంటనే వారి వద్దకు వెళ్లి ఆహ్వానిస్తాం.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

ఆళ్లపల్లి మార్చి28( జనం సాక్షి)
మండల పరిధిలోని మర్కోడు, జిన్నేలగూడెం, ఆళ్లపల్లి ,గుండాల గ్రామాల్లోని ఆర్సిఎం సీఎస్ఐ పెంతుకోస్తు దేవాలయాల్లోని గుడ్ ఫ్రైడే వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఆర్సిఎం విచారణ గురువు ఫాదర్ కూరపాటి యాకోబు, సిఎస్ఐ పాస్టర్ గుజ్జర్లపూడి ఏసుపాదం, ఫెలోషిప్ అధ్యక్షులు వర్మ అశోక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా ఏసు ప్రభు సిలువ వేయబడిన రోజున శుభశుక్రవారం వేడుకలను క్రైస్తవులు పురవీధుల గుండా బహిరంగ స్లీవ మార్గం, సుల్వారాధన, సిల్వ పై పలికిన 7 మాటలను క్రైస్తవ భక్తులకు వివిధ చర్చలలోని బోధించారు. ఏసుప్రభు శుక్రవారం సిలువ వేయబడి శనివారం తెల్లవారుజామున మృత్యుంజయుడై పునరుద్ధాన ఏసుప్రభు వేడుకలను క్రైస్తవ విశ్వాసులు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేరీ శాంతి, దామరిస్ స్వర్ణ జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్ సంఘ నాయకులు కర్కపల్లి నాగేశ్వరరావు రాంబాబు రామ్మూర్తి, నలిపిది కన్నయ్య, నిట్ట ప్రవీణ్, కర్కపల్లి సుధాకర్ చిరంజీవి దాసు అబ్బాస్, గాడిదల బాబు స్వామిదాస్, సులోచన ,మనమ్మ, బయమ్మ, కౌసల్య, చిట్టెమ్మ, సుజన ,సుజాత ,విజ్జమ్మ, మౌనిక, సంగీత ,రాజీవ్, మంగ ,అన్నపూర్ణ ,లలిత, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.



# రమజాన్ మాసంలో మానవ సేవ

## ఇఫ్తార్ సమయంలో ఎవరికెనా తినిపించినా, గుక్కెడు మంచినీరు త్రాగించినా పుణ్యం..

ఖమ్మం బ్యూరో,మార్చి29(జనంసాక్షి)
రమజాన్ ఉపవాసాల ద్వారా ముస్లిం సమాజంలో చోటు చేసుకునే మరో విశిష్ట లక్షణం సానుభూతి, సమతా భావన, రమజాన్ నెలలో ఒక వ్యక్తి పగటిపూట ప్రత్యేక సమయం వరకు. అన్న పానీయాలకు దూరంగా ఉంటాడు. తత్కారణంగా అతడికి ఆకలి, దాహం అనుభవంలోకి వస్తాయి. అన్నపానీయాలకు దూరంగా ఉండి అతడు ఆకలిని, దాహతృష్ణను అనుభవించి సత్యాన్ని గుర్తెరుగుతాడు. పేదరికం, లేమి కారణంగా ఆకలితో అలమటించే వారు ఒక్కో మెతుకు కోసం ఎలా అర్రులు చాస్తారో వారి దీనావస్థ ఏ విధంగా ఉంటుందో అవలోకనం చేసుకుం టాడు. దాంతో విశ్వానికి బీదవారు, అనాథలు మొదలైన వారి పట్ల సానుభూతి కలిగి అలాంటి వారికి సహాయ పడాలనే మనస్తత్వం జనిస్తుంది. ఈ కారణం చేతనే హదీసు ప్రబోధంలో పవిత్ర రమజాన్ మాసాన్ని సానుభూతి చూపాల్సిన నెలగా చెప్పడం జరిగింది. మౌలానా సయ్యద్ అబుల్ అలా మౌదుదీ ఈ అంశం గురించి ఇలా విశ్లేషించారు :ఈ సామూహిక ఆరాధన మూడవ మహత్తరమైన కార్యం. ఇది జనులందరినీ ఒకే వేదిక పైకి తీసుకొని వస్తుంది. ఉపవాసం వల్ల రోజూ కొన్ని గంటలపాటు ఒక సంపన్నుడికి ఆకలితో అలమటించే సాటి సోదరుని దీనావస్థ అనుభవంలోకి వస్తుంది. ఫలితంగా అతడు సదరు నిరుపేద సోదరుని కష్టాన్ని వాస్తవ కోణంలో దర్శిస్తాడు. దేవుని అభీష్టాన్ని చూరగొనే వైఖరి అతడిని తన బీద సోదరుల సహాయకుడిగా మారేలా ప్రేరేపిస్తుంది. చూడటానికి ఇది చాలా చిన్న విషయంగా అనిపించవచ్చు. కానీ ఉపవాసం నైతిక, సాంస్కృతికమైన లాభాలు గణనీయమైనవి. ఏ జాతికి చెందిన సంపన్నుల్లో నిరుపేదలు, బీదసాదల కష్టాల పట్ల మానసికంగా స్పృహ కలిగి ఉండటం, ఆచరణా పూర్వకంగా సానుభూతి నైజాన్ని ఏర్పరచుకోవడం, అలాగే సంస్థాగత వ్యక్తులకే విరాళాలు దానాలు పంచడం కాకుండా పేరుపేరునా ప్రతి ఒక్క అవసరార్థిని వెతికి మరీ పట్టుకుని సహాయ సహకారాలు అందేలా చేయడం జరుగుతుందో ఆ జాతికి చెందిన బలహీన వర్గాలు వినాశనం నుండి సురక్షితంగా ఉంటారు. పైగా పేద, సంపన్నుల మధ్య అసూయ ఈర్ష్య ద్వేషాల స్థానంలో ప్రేమ, సానుభూతితో కూడిన సంబంధాలు బలపడతాయి.

మనిషిలోనైతే ఇతరుల పట్ల సానుభూతి భావన జనిస్తుందో అతడు సాధ్యమైనంత మేరకు సహాయపడతాడు, వారి కష్టాల్లో అపదల్లో నేనున్నానంటూ ముందుకు వస్తాడు, వారికి లేమి స్థితిలో ఆసరాగా ఉంటాడు. చేతనైతే ఆర్థికంగా సహాయ పడతాడు. ఆర్థిక స్థోమత లేకపోతే ఆర్థికంగా కలవారిని సహాయ వడమని ప్రేరేపిస్తాడు. ఒకవేళ ఆ వ్యక్తిలో గనక అసలు సానుభూతి భావనే జనించకపోతే ఎవరి గురించీ తన మదిలో ఆలోచన సైతం కలిగి ఉండడు, అతడి వద్ద ధనరాశులు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నా ఒక్క పైసా కూడా ఇతరుల కోసం ఖర్చు పెట్టడం.'మానవ సేవ' అన్నది ధనవంతులు చేయాల్సిన పని అని మనం అపోహ పడతాం. యథార్థానికి ఇది సబబు కాదు. ప్రజాసేవ, మానవసేవ చేయడానికి శ్రీమంతులు కానక్కర్లేదు. మానవ సేవ ఆర్థికంగానే కాదు ఇతర అనేక పద్ధతుల్లో చేయవచ్చు. ఒకసారి దైవ ప్రవక్త తన సహచరుల సమావేశంలో ఇలా ప్రవచించారు: "ఏ వ్యక్తి అయితే ఒక ఉపవాసికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తాడో అతని పాపాలు మన్నించబడతాయి. అతడికి నరకం నుండి విముక్తి కలుగుతుంది. ఉపవాసికి లభించే ప్రతిఫలం దక్కుతుంది. ఉపవాసం ఉన్న వ్యక్తికి అందే ప్రతిఫలంలో కూడా ఏ లోటు జరగదు. ఈ ప్రవచనానికి ఆయన సహచర బృందం ఆయన తో ఇలా ప్రశ్నించ సాగారు దైవప్రవక్త మా అందరిలో ప్రతి ఒక్కరి వద్ద ఇతరులకు వంచిపెట్టే అంతటి ఆహార పదార్థాలు ఉండవు, మరి మా సంగతి ఏమిటి అని, దానికి ఆయన ఇలా వివరణ ఇచ్చారు: అల్లాహ్ ఇచ్చే ఈ పుణ్యం ఇఫ్తార్ సమయంలో ఎవరికెనా ఒక ఖర్జూర పండు అయినా సరే, లేదంటే పాలు, నీళ్ల ఒక గుక్కెడు అయినా సరే త్రాపించినా అతనికి కూడా పుణ్యం దక్కుతుంది".

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



మధిర ఆర్‌ని, మార్చి 29(జనంసాక్షి)
ఖమ్మం జిల్లా మధిర మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రువారం మధిర పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సామాజిక న్యాయం కోసం ఏర్పాటుచేసిన పార్టీగా తెలిపారు. బలహీనవర్గాలకు మొదటిసారిగా అత్యధిక సంఖ్యలో రాజకీయంగా అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. కిలో ర2. రూపాయల బియ్యం పథకం, జనతా వస్త్రాలు, మాండలిక వ్యవస్థ, పటేల్ పట్వారి రద్దు, లాంటి ఎన్నో కార్యక్రమాలు ఏర్పాటుచేసిన ఘనత తెలుగుదేశం పార్టీ దే అన్నారు. ఎన్టీఆర్ తర్వాత తెలుగుదేశం పార్టీని జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తగు రీతిగా పటిష్టం చేసినట్లు తెలిపారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నా తెలుగుదేశం పార్టీని పకడ్బందీగా, పటిష్టంగా నడిపిన ఘనత చంద్రబాబుదే అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.అనంతరం మధిర మండలంలో టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేకర్ బాబు,మండల టిడిపి అధ్యక్షుడు మార్నిడి పుల్లారావు, వేమూరి సునీల్,గురువులు,జగన్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# తుంబూరు దయాకర్ రెడ్డిని కలిసిన ఎంపిజే బృందం

ఖమ్మంటౌన్,మార్చి 29(జనంసాక్షి)
ఈరోజు ఎంపీజే జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, తన సభ్యులతో కలిసి మంత్రి పొంగులేటి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎంపీజే పరిచయ పుస్తకమును అందించారు. ఈ నెల 31వ తేదీ ఆదివారం జేఐహెచ్ కార్యాలయంలో జరుగు ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా దయాకర్ రెడ్డి గారిని ఆహ్వానించారు. వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా కోశాధికారి ఎండి హకీమ్, సభ్యులు అశ్రీన్, అహ్మద్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

కూసుమంచి ,మార్చ్ 29(జనంసాక్షి)
తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి న ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ , నేలకొండపల్లి , కూసుమంచి మండల కేంద్రాలలో స్వర్గీయ నందమూరి తారకరామారావు స్థాపించిన పార్టీ తెలుగువారున్నంత వరకూ వుంటుందని అన్నారు ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి , కార్యకర్తలు ప్రజలకు మిఠాయిలు పంచారు , అన్న చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు అలాగే జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలని ప్రజలకు వివరించారు యువ నాయకులు నారా లోకేష్ బాబు పార్టీ కోసం కార్యకర్త లకు అండగా వుండటం సంతోషమని మా భవిష్యత్ నాయకుడు లోకేష్ బాబు అని పలువురు కొనియాడారు, జరగబోయే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం తధ్యమని దీమా వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు ,నేలకొండపల్లి అధ్యక్షులు అరెకట్ల కొండలరావు , నాయకులు నల్లమాస మల్లయ్య , సూరపనేని రామక్రిష్ణ తలశీల గోపి, పావులూరి వెంకటేశ్వర్లు నూక హనుమంతరావు , గోగినేని సీతారాంబాబు, మీరా, కోలేటి మస్తాన్ రావు, డాక్టర్ నాగరాజు చౌదరి గోపి వెంకన్న ,తుళ్లూరి భాస్కరరావు ,గోవిందు ఎల్లయ్య రామనాథం ,శ్రీనివాస్ నవీన్ సురేష్ నాగేశ్వరరావు , %ఎ% రాజు , మల్లెంపాటి అప్పారావు, చావా అజయ్, దొడ్డ కృష్ణారావు, బొల్లికొండ హన్మంతు, పాలడుగు కృష్ణప్రసాద్, చుండూరి రాజేశ్వరి, కర్నాటి అశ్వినికుమార్, పద్మనాబుల నారాయణ రావు, చావా రామారావు తదితరులు పాల్గొన్నారు.






# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసు నమోదు ఎస్ఐ రామ్మూర్తి



కొండమల్లేపల్లి మార్చి 29 జనం సాక్షి : కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఓ వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ రామూర్తి తెలిపారు ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల ప్రభాకర్ రెడ్డి కుమారుడు కంచర్ల మధుకర్ రెడ్డి 33 వయస్సు తేది 13.03.2024 నాడు ఉదయం 5 గంటలకు ఇంట్లో నుండి ఇంట్లో వాళ్లకు చెప్పకుండా వెళ్ళాడు ఇంతవరకు తిరిగి ఇంటికి రానందున పోలీసులను ఆశ్రయించాడు మిస్సయిన కుమారుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు మిస్సయిన వ్యక్తి ఎవరికైనా కనిపించినచో కొండమల్లేపల్లి ఎస్ఐ చరవాణి నంబర్ 871267 0226 మరియు సిఐ కొండమల్లేపల్లి చరవాణి నంబర్ 871267 0157కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

# ఘనంగా టిడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**- పేదల పాలిట పెన్నిధి టిడిపి పార్టీ**

**-రూ.2 లకే కిలో బియ్యం అందించి ప్రజల ఆకలి తీర్చిన మహనీయుడు.**

**-సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న గొప్ప వ్యక్తి.**

మణుగూరు, మార్చి 29 (జనంసాక్షి):
టీడీపి పార్లమెంట్ అధికార ప్రతినిధి వాసిరెడ్డి చలపతి రావు అధ్వర్యంలో మణుగూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.
నాయకులు, కార్యకర్తల నడుమ టీడీపీ జెండాను అవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం సమితి సింగారం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బచ్చుల భారతీ, వార్డ్ సభ్యులు ఎస్.కె. కబుర్నిషా బేగం పార్టీ సీనియర్ నాయకుడు చింతల ఎల్లయ్య అబ్దుల్ నబి లకు శాలువాతో ఘనంగా





సత్కరించారు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు చలపతి రావు మాట్లాడుతూ... రాజకీయమంటే కేవలం ఒక వర్గం సొంతమని భావించే రోజుల్లో ఎన్టీఆర్ టీడీపీని స్థాపించి తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పెద్దలకు చాటి చెప్పారన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని చాటుతూ ప్రజా క్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయ వ్యక్తి ఎన్టీఆర్ అని ప్రశంసల జల్లు కురిపించారు. నేడు అమలులో ఉన్న అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి.. రూ. 2 కే.కిలో బియ్యం అందించి ప్రజల ఆకలి తీర్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని నొక్కి చెప్పారు. వృద్ధాప్య పింఛన్లు తెచ్చి వృద్ధులకు అండగా నిలిచిన వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం మాజీ సర్పంచ్ బచ్చల భారతి యార్లగడ్డ రాజా మల్లీ డి లోకేష్ బేగం హరి పూర్ణ రామారావు మోహన్ రావు శంకరయ్య రాంబాబు సుమేష్ సతీష్ చందర్రావు బుల్లబ్బాయి విజయలక్ష్మి రమా తదితరులు పాల్గొన్నారు.

# పదవిని ప్రజాసమస్యల పరిష్కారానికి వినియోగిస్తా

## మండలాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులు రప్పిస్తా

## - సీఎం పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్

## సీఎం పీఆర్వోను సన్మానించిన ప్రెస్‌క్లబ్





కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) : పదవి ని ప్రజాసమస్యల పరిష్కారానికి వినియోగిస్తా తప్ప పైరవీలకు తావివ్వనని సీఎం రేవంత్‌రెడ్డి పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్ అన్నారు. కారేపల్లి మండలం కమలాపురంకు చెందిన దూదిపాళ్ల విజయ్‌కుమార్ సీఎం పీఆర్వోగా నియమితులై తొలిసారిగా కారేపల్లి మండలానికి వచ్చిన సందర్భంగా శు క్రవారం అయనను కారేపల్లి ప్రెస్ క్లబ్, కమలాపురం యూత్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో దూదిపాళ్ల విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గురువులు వేసిన పునాధులే తనను ఇంత స్ధాయికి తీసుకవచ్చారని అప్పటి గురువులను గుర్తుచేసుకున్నారు. సింగరేణి కాలరీస్, మాధారం డోలమైట్ మైన్స్ ద్వారా మండలానికి రావల్సిన సీఎస్ఆర్ నిధులపై ఆ సంస్ధల అధికారులతో చర్చించి నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఇప్పటికే సీఎస్ఆర్ నిధుల విషయమై సింగరేణి సీఎండీ బలరాం తో మాట్లాడినట్లు తెలిపారు. పార్టీలు ఏదైనా ప్రజా సమస్యలపై వచ్చిన వారికి తన వంతు సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అంతకు మందు ఎంపీపీ మాలోత్ శకుంతల, జీడ్పటీసీ వాంకుడోత్ జగన్‌లు మాట్లాడుతూ మండలంలో సాగునీరు, రహదారుల సమస్యలను వివరించారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘువులు, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలని కోరారు. మండల వాసికి పీఆర్వో కావటం అభినందనీయమన్నారు.

**సన్మానించిన కమలాపురం యూత్**

కమలాపురంకు చెందిన దూదిపాళ్ల విజయ్‌కుమార్‌ను ఆగ్రామ యువకులు, వివిధ రంగాలలో స్ధిరపడిన వారు సన్మానించారు. విజయ్‌కుమార్‌తో పాటు ఆయన తల్లిదండ్రులు దూదిపాళ్ల భాస్కర్‌రావు–కళావతి లను సన్మానించారు. గ్రామంలో యువకులకు విజయ్‌కుమార్ స్పూర్తి అని వారు తెలిపారు. విద్యార్ధిగా ఉన్న దశ నుండి గ్రామంలోని తోటి వారిని ప్రోత్సహించి ఉన్నత స్ధితికి వెళ్లటానికి అనేక విధాలుగా సాయం అందించిన మార్గదర్శి దూదిపాళ్ల అని ఆ గ్రామ యువకులు కొనియారు. వీ కేర్ స్వచ్చంధ సంస్ధ ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిలో విజయ్‌కుమార్ పాత్ర మరవలేనిదన్నారు. ఈసందర్బంగా ఆదెర్ల శంకర్ పాడిన పాట ఆకట్టుకుంది.

ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు ఇమ్మడి రమాదేవి, పెద్దబోయిన ఉమాశంకర్, విద్యావేత్తలు ఎండీ.బాబు, చెవుల వెంకటేశ్వర్లు, ఎన్ఆర్ఐ అసోసియేషన్ నాయకులు నూతలపాటి నాగేశ్వరరావు, తోటకూరి పిచ్చయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ), గుగులోత్ భీముడు, బోడా సెట్‌రాం, వడ్డె అనంతయ్య, గుత్తా గంగయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గమిడి నర్సింహరావు, బీఆర్ఎస్ నాయకులు జడల వెంకటేశ్వర్లు, డొంకెన రవీందర్, ఎస్‌కె.గౌసుద్దీన్, ఆదెర్ల రామారావు, టీడీపి నాయకులు పోలూరి రామారావు, యాకుబ్‌పాషా, బోడా మంగీలాల్, బీజేపీ నాయకులు కల్తి రాంప్రసాద్, తురక నారాయణ, కమలాపురం యూత్ సభ్యులు మల్లెల కోటి, రేపాల సతీష్, వడ్డె ఉదయ్, వడ్డె సంపత్, శాగంటి లక్ష్మినారాయణ, శాగంటి కిరణ్, ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు అనంతారపు వెంకటాచారి, ప్రధానకార్యదర్శి పగడాల నాగేశ్వరరావు, కోశాధికారి పాలిక శ్రీనివాస్, సహాయకార్యదర్శి తేళ్ల శ్రీనివాసరావు, కే.వెంకటేశ్వర్లు, కొత్తూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం

దేవరకొండ జనం సాక్షి మార్చి 29

దేవరకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నేరెడుగొమ్ము మండల అధ్యక్షుడు కోతి అమరేందర్ రెడ్డి, దేవరకొండ మండల అధ్యక్షుడు గార్లపాటి శ్రీను, చందంపేట మండల అధ్యక్షుడు చిలుకూరి బ్రమ్మచారి,నీల సుమన్,గార్లపాటి కృష్ణ,దొడ్డి శ్రీను,చింతల వాసు,చంద్రమౌళి,మల్లికార్జున్ టీ ఎం ఎస్ ఎఫ్ నల్గొండ పార్లమెంట్ అధ్యక్షుడు వస్కుల రాజేష్ ,జర్పుల జగన్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చిలుకూరు,మార్చి 29(జనంసాక్షి):

మండల కేంద్రంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు కొల్లు నరసయ్య కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ త్వరలో పూర్వ వైభవం వస్తుందని పార్టీ అధికారంలోకి రావాలని గత 20 సంవత్సరాల నుండి పార్టీ కోసం అహర్నిశలు జెండాలు మోస్తున్న కార్యకర్తలకు భవిష్యత్తులో సముచిత స్థానం లభిస్తుందని పార్టీకి మంచి రోజులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అమరారపు శ్రీమన్నారాయణ, మండలపార్టీ అధ్యక్షులు, సాతులూరు గురవయ్య, కొండా సోమయ్య, కొల్లు సత్యనారాయణ, గుండు వీరబాబు, మస్తాన్, సిద్దెల శ్రీనివాస్, మరీదు శ్రీను, కొండా లక్ష్మయ్య, కొల్లు నాగేశ్వరరావు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రారంభోత్సవ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

స్వచ్ఛమైన నేతి మిఠాయిలను ప్రజలకు తక్కువ ధరలకు అందించేందుకు నూతనంగా బెంగళూరు అయ్యంగార్ బేకరీని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కాంప్లెక్స్ లో ప్రారంభించినట్లు నిర్వాహకులు మనోజ్ శుక్రవారం తెలిపారు.గత కొన్నేళ్లుగా వివిధ ప్రాంతాల్లో బెంగళూరు అయ్యంగార్ బేకరీ తన అమూల్యమైన సేవలను వినియోగదారులకు అందిస్తుందన్నారు.సూర్యాపేట వాసులకు స్వచ్ఛమైన మిఠాయిలను అందించేందుకు నూతన బ్రాంచ్ ని ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు.ప్రారంభోత్సవ సందర్భంగా పలు ఆఫర్లను ఇస్తున్నట్లు చెప్పారు.వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమ వద్ద వివిధ రకాల కేక్ లు, బర్గర్స్, సాండ్విచ్, అన్ని రకాల బిస్కెట్స్, బేకరీ ఐటమ్స్ లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గౌస్ మహమ్మద్, రఫీ, చంద్రశేఖర్, శశాంక్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలకు తనిఖీ చేసిన ఏడీఏ

### పీవోఎస్ మిషన్ ద్వారా ఎరువుల అమ్మకాలు- ఏడీఏ కరుణశ్రీ

కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) : ఎరువుల అమ్మకాలను పీవోఎస్(పాయింట్ అఫ్ సేల్) మిషన్ ద్వారానే సాగించాలని ఎరువుల దుకాణదారులకు వైరా ఏడీఏ టీ.కరుణశ్రీ సూచించారు. శుక్రవారం కారేపల్లి మండలంలోని సోసైటీతో పాటు ఎరువుల దుకాణాలను ఏడీఏ తనిఖీలు చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ యూరియా, డీఏపీపై ప్రభుత్వం అధిక సబ్సిడీ ఇస్తుందని అది దుర్వినియోగం కాకుండా అమ్మకాలపై ప్రభుత్వం నిఘా పెట్టిందన్నారు. ఎరువుల అమ్మకాలను ఎంఆర్‌పీ మించి అమ్మితే చర్యలుంటాయని హెచ్చరించారు. రైతు సోదరులు ఎరువు కొనుగోలు చేసేటప్పుడు ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లాలని సూచించారు. రైతు సోదరులు పంటల నమోదు పై అశ్రద్ద చేయవద్దని తమ భూములలో వేసిన పంటల వివరాలు ఏఈవో ల ద్వారా ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు. ఏడీఏ వెంట ఏవో కే.ఉమామహేశ్వర్‌రెడ్డి ఉన్నారు.



## కాంగ్రెస్ లో చేరిన సంత ఆలయ చైర్మన్ ఐలయ్య



కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) : కారేపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి(సంత) ఆలయ చైర్మన్, సోసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సేవ చేసే నాయకులను దగ్గరికి తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ కోసం శ్రమించి ప్రభుత్వ పధకాలను ప్రజల దరి చేర్చాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ సభ్యులు సీతారాములు, ఏన్కూరు సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, కారేపల్లి సోసైటీ డైరక్టర్ బానోత్ హీరాలాల్, నాయకులు గుగులోత్ చింటూ తదితరులు పాల్గొన్నారు. .

## మండలంలో పర్యటించిన సీఎం పీఆర్వో విజయ్‌కుమార్

### ఘన స్వాగతం ఫలికిన గ్రామస్తులు



కారేపల్లి, మార్చి29(జనంసాక్షి) : సింగరేణి మంధలంలో సీఎం పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్ శుక్రవారం పర్యటించారు. కారేపల్లిలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన అభినందన సభలో సన్మానం అందుకున్న ఆయన కొత్తకమలాపురం, పాతకమలాపురం గ్రామాల్లో పర్యటించి చిన్ననాటి మిత్రులు, పెద్దలను కలిశారు. వారితో పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం ఫలికారు. ఈసందర్భంగా గ్రామస్తులు సన్మానించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు కొత్త తిరపతయ్య, ఎంపీటీసీ దారావత్ పాండ్యానాయక్, యూత్ అధ్యక్షులు కొత్త వెంకట్, రేపాల సతీష్, గ్రామపెద్దలు గుండి నాగేష్, అడెపు వెంకన్న, కొడిమళ్ల వెంకట్, నాగేశ్వరరావు, బానోత్ లక్ష్మన్, కాటిన్ని రామారావు, వడ్డె అప్పారావు, దూదిపాళ్ల పుల్లయ్య, కొడిమళ్ల లక్ష్మి, గుంటి మాధవి, అనూష, రాంబాబు, తడికమళ్ల నితీష్, తేజావత్ బాబురావు, మల్లెల కోటి తదితరులు పాల్గొన్నారు.